# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

**Bullet Edition**

బుధవారి 7 జనవరి 2026 www.prajaswaramdaily.com 5 pm


## కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక

**– పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**



**తూప్రాన్ జనవరి 7 (ప్రజాస్వరం )** తూప్రాన్ మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు ధనరాజ్ రమేష్, లింగం, సత్తయ్య, రమేష్, రవి, రాజు వెంకట్ ధర్మేందర్ ప్రశాంత్ అల్తాఫ్ లు కాంగ్రెస్ పార్టీ నుండి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ప్రతాపరెడ్డి గారి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది వారికి గులాబీ కండువా వేసి బిఆర్ఎస్ లోకి పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి చేర్చుకున్నారు

# గిరిజనుల దేవత జంగుబాయి జాతర
# సంబరాలలో ఆదివాసులు







**ఆదిలాబాద్ జిల్లా జనవరి 07 ( ప్రజాస్వరం)** ఆదివాసీలకు ప్రకృతితో విడదీయరాని బంధం ఉంది, అడవే వారి జీవనాధారం,వారి భాష, వేషధారణ, పూజలు, పండుగలు అన్నీప్రకృతితో ముడిపడి ఉంటాయి, ముఖ్యంగా పుష్యమాసంలో జంగుబాయి అమ్మవారిని పూజిస్తారు, ఈజాతర నెలవంక కనిపించిన వేకువజామున మొదలైనెల రోజుల పాటు కొనసాగుతుంది, వివిధ రాష్ట్రాలనుంచి లక్షల మంది భక్తులు ఈ జాతరకు వస్తారు.వారి భాష, వేషధారణ, పూజలు, పండుగలు ప్రత్యేకంగా ఉంటాయి. ఈ జాతర, వారి జీవనశైలికి ఆదివాసీసంస్కృతికి అద్దం పడుతుంది, వారి నమ్మకాలు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. తెలంగాణ, మహారాష్ట్రసరిహద్దులోని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా రమెరిమండలం మహారాజ్ గూడ సమీపంలోని సహ్యాద్రి పర్వతాల్లోని గుహలో సహజసిద్ధంగా కొలువైన జంగుబాయిఅమ్మవారిని ఆదివాసీలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. వేల ఏండ్ల చరిత్ర కలిగిన పుణ్యక్షేత్రంలోప్రతి ఏటా జాతరను నిర్వహిస్తుంటారు. మన రాష్ట్రంతోపాటు ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుంచి ఆదివాసీలైన గొండులు,పర్దాన్, కోలాం తెగలకు చెందిన ప్రజలు దర్శించుకుంటారు. పుణ్యక్షేత్రంలో 8 గోత్రాల కటోడాలు సంప్రదాయం ప్రకారం కఠిన నియమాలతో జాతర పూర్తయ్యేదాకా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.

### దీపోత్సవంతో మొదలు

ఎనిమిది గోత్రాల కటోడాల ఆధ్వర్యంలో ముందుగా దీపోత్సవంతో ప్రారంభిస్తారు. తుమ్రం, కొడప, సలాం,రాయిసిడాం, హెర్రె కుమ్ర, మరప, వెట్టి, మందడి.. ఇలా ఎనిమిది గోత్రాల కటోడాలు (పూజరులు) తొలిరోజుకాలినడకన పూజా సామగ్రి తీస్కుల్లి అదే రోజు రాత్రిదీపారాధన చేసి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఇలా జాతర ముగిసే వరకు పూజలుకొనసాగిస్తుంటారు. జాతర జరిగే రోజుల్లో ఆదివాసీలుఉదయం తమ ఇండ్ల ముందు ఆవుపేడతో అలుకు చల్లుతారు. ఇంటి ఆవరణలోకి చెప్పులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. కాళ్లకి చెప్పులు కూడా వేసుకోరు.నేలపైనే పడుకుంటారు. మద్యం అసలే ముట్టుకోరు.కనీసం హొటల్లో నీటిని కూడా ముట్టుకోరు. ఇంటినుంచి కాలినడకన ఆలయానికి చేరుకుం టారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మధ్యలో బస చేయాల్సివస్తే గంపను నేలపై ఉంచ కుండా మూడు బండలనుపేర్చి గో మూత్రంతో శుభ్రం చేసిన తర్వాత రాళ్లపైపెడతారు.జాతరకు వెళ్తూ మధ్యలో టోప్లకస (కోనేరు)లో పుణ్యస్నానాలు చేసి ఆలయానికి చేరుకుంటారు.

### నైవేద్య సమర్పణ

ఆదివాసీ రైతులు పండించిన వడ్లను దంచి బియ్యం సేకరిస్తారు. గోధుమ పిండి, పప్పు, బెల్లంతో పాటు నువ్వులనూనెతో నైవేద్యం వండుతారు. దీపారాధనకు నువ్వులనూనె, నెయ్యి, ఆముదం వినియోగిస్తారు.

గంపలో కొబ్బరికాయ, ఆగరవర్తులు, చంద్రం, గుగ్గిలం, కుంకుమ,గులాలు, వంట సామగ్రి పెట్టుకుని సంప్రదాయ వాయిద్యాలతో తరలివెళ్తారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పిస్తారు. అనంతరంమైసమ్మ, పోచమ్మ, రావుర్క్ వద్ద మొక్కులు చెల్లించుకుంటారు. రాత్రి వంటలు చేసుకుని భోజనాలు చేసిఆట పాటలతో అమ్మవారిని ఆరాధిస్తుంటారు.

## జిల్లావ్యాప్తంగా తహసిల్దార్ లకు వినతిపత్రాలు

**– పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి**



**తూప్రాన్ జనవరి 7 (ప్రజా స్వరం )** మెదక్ జిల్లా వ్యాప్తంగా నర్సాపూర్ కొల్చారం నిజం పేట్ తహసిల్దారులకు బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని వినతి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఆదేశాలతో మెదక్ జిల్లా రాజ్యాధికారం పార్టీ అధ్యక్షులు ఇమాంపూర్ యాదగిరి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి నాగేష్ ముదిరాజ్ కొల్చారం ఇన్చార్జ్ రవీందర్ లు తహసీల్దార్ లకు బిసి సబ్ ప్లాన్ అమలు చేసే విధంగా చూడాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరుతున్నారు

## కిష్టారెడ్డిపేట్‌ను ప్రత్యేక డివిజన్‌గా
# ఏర్పాటు చేయాలి

**- ఎమ్మెల్సీ అంజిరెడ్డికి అఖిలపక్ష నాయకుల వినతి**



**అమీన్ పూర్, జనవరి 07(ప్రజా స్వరం)** పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట్‌ను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.అమీన్ పూర్ మున్సిపాలిటీని ప్రస్తుతం రెండు డివిజన్లుగా విభజించగా, పెరుగుతున్న జనాభా, అభివృద్ధి అవసరాల దృష్ట్యా మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా విభజించాలని, అందులో భాగంగా కిష్టారెడ్డిపేట్‌ను మరో డివిజన్‌ ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి సానుకూలంగా స్పందించారు. అమీన్ పూర్ మున్సిపాలిటీని నాలుగు డివిజన్లుగా విభజించాలని ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కూడా కిష్టారెడ్డిపేట్‌ను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి తన పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.

ఈ అంశంపై సంబంధిత మంత్రి, జీహెచ్ఎంసీ కమిషనర్‌తో చర్చించి కిష్టారెడ్డిపేట్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## టిఆర్టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన లక్ష్మణ్



**పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి తూప్రాన్ జనవరి 6 (ప్రజాస్వరం) :** తూప్రాన్ పాఠశాలలో టిఆర్టిఎఫ్ జిల్లా క్యాలెండర్ తోపాటు డైరీ పట్లూరి లక్ష్మణ్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ , జిల్లా సెక్రటరీ , ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


## గ్రామ పంచాయతి కార్యాలయానికి మోదీ ఫోటో అందజేతా...



**గజ్వేల్ /వర్గల్ జనవరి 07 ప్రజాస్వరం** వర్గల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో బిజెపి వర్గల్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ బూత్ అధ్యక్షులు పరశురామ్ గౌడ్, ఉప సర్పంచ్ హేమలత జ్ఞానేశ్వర్ గౌడ్ కార్యకర్తలు సిహెచ్ సుధాకర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్,బాలేష్ వారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రటరీకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోని అందజేశారు.

## శ్రీకాంత్ రెడ్డిని ప్రశంసిస్తున్న గ్రామస్తులు,
# రైతులు, పూర్ణరాజు గౌడ్ ప్రతినిధి





**తూప్రాన్ జనవరి 6 (ప్రజాస్వరం)** విద్యార్థులు. ప్రభుత్వ నక్ష రోడ్డు కబ్జాకు గురి అయిన విషయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ గారికి అధికారుల దృష్టికి మరియు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి రోడ్డు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి న కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి నీ గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. రెండు మండలాలు తూప్రాన్, శివంపేట సరిహద్దు గల గ్రామాలు గుండ్లపల్లి గ్రామపంచాయతీ శివారులో గల నర్సాపురం పల్లె నుండి వెంకటాపూర్ పిటి. వరకు ఉన్న నక్ష రోడ్డు కష్టాలను ఎట్టకేలకు రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు తీరిన సమస్య. ఆయా గ్రామాలకు నక్ష రోడ్డు పూర్తి చేయడం జరిగింది. రైతుల సహకారంతో, గ్రామస్తుల సహకారంతో నూతనంగా రోడ్డును నిర్మించడం జరిగింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి సహకారంతో త్వరలో రోడ్డుకు నిధులు మంజూరు చేయించి పూర్తిగా వినియోగంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానని శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శ్రీకాంత్ రెడ్డిని ప్రశంసిస్తున్న గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు. ప్రభుత్వ నక్ష రోడ్డు కబ్జాకు గురి అయిన విషయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ గారికి అధికారుల దృష్టికి మరియు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి దృష్టికి విద్యార్థులకు తీరిన సమస్య. ఆయా గ్రామాలకు నక్ష రోడ్డు పూర్తి చేయడం జరిగింది. రైతుల సహకారంతో, గ్రామస్తుల సహకారంతో నూతనంగా రోడ్డును నిర్మించడం జరిగింది.

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారి సహకారంతో త్వరలో రోడ్డుకు నిధులు మంజూరు చేయించి పూర్తిగా వినియోగంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేస్తానని శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.


తీసుకువెళ్లి అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి రోడ్డు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి న కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి నీ గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. రెండు మండలాలు తూప్రాన్, శివంపేట సరిహద్దు గల గ్రామాలు గుండ్లపల్లి గ్రామపంచాయతీ శివారులో గల నర్సాపురం పల్లె నుండి వెంకటాపూర్ పిటి. వరకు ఉన్న నక్ష రోడ్డు కష్టాలను ఎట్టకేలకు రైతులకు, ప్రజలకు,


## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

**– పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**



**తూప్రాన్ జనవరి 7( ప్రజాస్వరం ) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని నర్సాపూర్ తహశీల్దార్ కు రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు హిమాంపూర్ యాదగిరి గౌడ్ , నర్సాపూర్ ఇన్చార్జి రాముడు , సోషల్ మీడియా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో దొరికిన ఫోన్ ను బాధితురాలికి అప్పగింత

**– ఫోన్ అందజేస్తున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్.**



గజ్వేల్ జనవరి 07 (ప్రజాస్వరం) :నాగమణి అనే మహిళ తన సెల్ ఫోను ఉదయం మార్కెట్లో పోగొట్టుకుంది దాని సమీపంలో విధులు నిర్వహిస్తున్న సాంబశివరావు, గజ్వేల్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ కింద పడిపోయిన ఫోనును గమనించి అందులో కాంటాక్ట్ నెంబర్ కు ఫోన్ చేసి ఫోన్ దొరికినదని తెలుపగానే సదరు మహిళా నాగమణి ఫోను తనదేనని రాగానే విచారణ చేసి ఫోను అప్పగించడం జరిగింది. పోయిన పోను అప్పగించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపింది.